

మెదడుకు.. పదును?

# కరెంట్ మీటర్

**1** టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరఫున 12వేల కుపైగా పరుగులతో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మన్‌గా అలిస్టర్ కుక్ ఇంతకుముందు స్థాపించిన రికార్డును ఎవరు బద్దలు కొట్టాడు?

**2** టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా తన 86వ ఏట అక్టోబర్ 9న మరణించారు. ఆయన స్థానంలో టాటా ట్రస్ట్ తదుపరి చైర్మన్‌గా ఎవరు నియమితులు అయ్యారు?

**3** టీవీ కార్టూన్ షోల్లో ప్రసిద్ధి చెందిన కార్యక్రమాల్లో 'డోరెమాన్' ఒకటి. డోరెమాన్ పాత్రకు డబ్బింగ్ చెప్పిన కళాకారిణి తన 90వ ఏట ఇటీవల మరణించారు. ఆమె ఎవరు?

**4** ఇటీవల ఓ రాకెట్ బూస్టర్ నింగిలోకి దూసుకువెళ్లి మళ్లీ అది తనను ప్రయోగించిన లాంచ్‌ప్యాడ్‌కు తిరిగి చేరుకుంది. ఈ ప్రయోగం నిర్వహించిన సంస్థ ఏది?

**5** అణుబాంబు పేరు చెప్పగానే జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాల వినాశనం గుర్తుకువస్తుంది. అయితే, 1945 నాటి అమెరికా అణుదాడిని తట్టుకుని బతికినవాళ్లు అణ్వస్త్ర రహిత ప్రపంచం కోసం ప్రారంభించిన ఉద్యమానికి నోబెల్ శాంతి బహుమతి లభించింది. దాని పేరేంటి?

**6** ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన 'హనుమాన్' చిత్రానికి మంచి ఆదరణ దక్కింది. ఆ సంస్థ నుంచి మూడో చిత్రంగా తొలి ఫిమేల్ సూపర్ హీరో మూవీని నిర్మించనున్నట్టు వార్తలు వచ్చాయి. అది ఏ చిత్రం?

**7** 4 సంవత్సరాల 254 రోజుల వయసులోనే ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో 'లిటిల్ గర్ల్ ,బిగ్ ఎమోషన్స్' అనే పుస్తకం రాసి... రెండు భాషల్లో పుస్తకం ప్రచురించిన అతి పిన్న వయస్కురాలిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ఒడిశాకు చెందిన బాలిక ఎవరు?

**8** అక్టోబర్ అంటే వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి నోబెల్ పురస్కారాలు ప్రకటించే మాసం. ఈ ఏడాది నోబెల్ సాహితీ పురస్కారం ఎవరికి ప్రకటించారు? ఏ దేశానికి చెందిన వ్యక్తి?

**9** యూరప్‌కు చెందిన ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) కన్సర్న్ వరల్డ్ వైడ్, వెల్ట్‌హంగర్‌హిల్ఫ్ ప్రతి ఏడాది అక్టోబర్‌లో ప్రపంచ ఆకలి సూచీని ప్రకటిస్తాయి. ఈ ఏడాది భారతదేశం ఎన్నో స్థానంలో నిలిచింది?

**10** నేపాల్‌కు చెందిన 18 ఏళ్ల పర్వతారోహకుడు 8 వేలకుపైగా మీటర్ల ఎత్తయిన 14 పర్వతాలను అధిరోహించిన అతిచిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. అతనెవరు?




















## జవాబులు

1. జో రూట్
2. నోయల్ టాటా
3. జపాన్‌కు చెందిన నొబుయో ఒయామా
4. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ (స్టార్ షిప్ రాకెట్‌ను ప్రయోగించింది.)
5. నిహాన్ హిడాంక్యో
6. మహాకాళి (బెంగాల్ నేపథ్యంలో కాళీమాత ప్రధానంగా నిర్మాణం కానుంది)
7. అన్వి విశేష్ అగర్వాల్
8. దక్షిణ కొరియాకు చెందిన హాన్ కాంగ్‌కు (తన రచనల్లో చరిత్ర గాయాలు, మానవ జీవితంలోని పెళుసుతనాన్ని అభివ్యక్తీకరించారు)
9. 127 దేశాల జాబితాలో 105వ స్థానంలో.
10. నిమా రింజి షెర్పా